### దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ

# పోరాటానికి అంకురార్పణ

- కొమరయ్య పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అమరుల ప్రాణ త్యాగమే విముక్తి పోరాటాలకు ప్రేరణ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 96వ జయంతి



**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**

భూస్వామ్య దోపిడి వ్యవస్థకు, పెత్తందారీ ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, అయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సిపిఐ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 96వ జయంతి సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబానికిచెందిన రెండు పదుల వయస్సు కూడా దాటని వయస్సులో నాటి నిజాం దురాగతాలకు, దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్యఅని అన్నారు. కడవెండిలో రెవిన్యూ, పోలీసులతో ప్రజల నుంచి దాన్యానికి పన్ను విధించిన పరిస్థితిలో లెవీధాన్యాన్ని వసూలు చేయడాన్ని నిరసిస్తూ సాగిన వీరోచిత పోరాటంలో అగ్రభాగాన నిలిచి తుపాకీ తుటాలకు బలయ్యాడని, ఆయన మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని, దొడ్డి కొమరయ్య మరణంతోనే నిజాం నాటి తెలంగాన అంతటా నిరసనలు ప్రారంభమై సాయుధ పోరాటంగా మారిందని గుర్తు చేశారు. దొర, భూస్వామ్య, పటేల్ పట్వారీ వ్యవస్థలను కూల్చడానికి కొమర య్య మరణం విప్లవ రూపాన్ని తీసుకువచ్చిం దన్నారు. నాటి అమర నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, కె.రత్నకుమారి, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, జర్పుల ఉపేందర్, పారుపర్తి రాజు, సర్వేష్, కె.సోమయ్య, బాజోజు రవికుమార్, అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.






### బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా

## నూతన మహిళా కమిటీ ఎంపిక

### టౌన్ మహిళ అధ్యక్షురాలిగా మాట్ల గాయత్రి

**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలిగా మాట్ల గాయత్రి, జిల్లా ఉపాధ్యక్షురాలిగా కోపెల్లి మునీల రాజ్, జిల్లా కార్యదర్శిగా వాసర్ల నాగమణిను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ నాయకురాలు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తమపై ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు వారికి ముందుగా కృతజ్ఞతాభి పాదాభివందనాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతూ నిద్రాహారాలు మాని నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా పని చేస్తున్న వనమా రాఘవకు కృతజ్ఞతలు తెలిపారు. నమ్ముకున్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని నమ్ముకున్న వారికి అన్యాయం చేయదని తప్పకుండా వారి కష్టానికి తగిన గుర్తింపు ఇస్తుందని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై, పార్టీ అభివృద్ధి కై, పార్టీ బలోపేతానికి మేము తప్పకుండా మనసా, వాచ, కర్మణా పని చేస్తామని ఈ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీత లక్ష్మి, వార్డ్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.





### కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల సమస్యలపై జక్కం రమేష్‌తో చర్చించిన రజాక్

**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌తో జి.ఎం ఆఫీస్ నందు టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, కలవడం జరిగింది. జే.వి.ఆర్.ఓ.సి.పి, జీ.కే ఓ.సి.పి, ఉద్యోగుల మాన్ పవర్‌కి సంబంధించిన సమస్యలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా గతంలో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ సంబంధించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌కు సంబంధించిన చుట్టూ కాంపౌండ్ వాల్ అదే విధంగా ముందు గేటు, ఆర్చ్‌తో పాటు గ్రౌండ్ విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, కోరుతూ జి.ఎం,తో ఈ విషయంపై చర్చించడం జరిగింది. జిఎం సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



- నా ప్రాణం వున్నంతకాలం కొత్తగూడెం అభివృద్ధికి కృషి చేస్తా..
- సరిహద్దులు తెలియని వాళ్ళు ఇక్కడకు వచ్చి డ్రామాలు
- సొమ్ములు ఎక్కడి నుండి వచ్చాయో.. బట్టబయలు చేస్తాం
- కొత్తగూడెంలో పుట్టి పెరిగి వార్డు మెంబెర్ నుండి మంత్రి వరకు చేశా..
- కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో టికెట్ నాదే..గెలిచేది నేనే...
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో రామవరంలో ఆత్మీయ సమ్మేళనం
- భారీగా హాజరైన కార్యకర్తలు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు

# కొత్తగూడెం గడ్డా నాదే..

# అడ్డా నాదే..!

**కొత్తగూడెంలో మీ ఆటలు సాగవు**

**మేము ఏమైనా చెవులో పూలు పెట్టుకున్నామా..?**

శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)

" ఈ గడ్డ నాదే కొత్తగూడెం అడ్డా నాదే...! నా ప్రాణం వున్నంతకాలం కొత్తగూడెం అభివృద్ధికి కృషి చేస్తా.. చిట్టిరామవరం, బంగారు చిలుక, కేటీపీఎస్, 4ఇంక్లైన్ వంటి ప్రాంతాలే కాదు అసలు కొత్తగూడెం సరిహద్దులు తెలియని వాళ్ళు ఇక్కడకు వచ్చి డ్రామాలు చేస్తున్నారు.. కొత్త కొత్త కార్యక్రమాలకు సొమ్ములు ఎక్కడి నుండి వచ్చాయో.. బట్టబయలు చేస్తాం.. కొత్తగూడెం ప్రజలు చెవిలో పూలు పెట్టుకోలేదు.. చెవులో ఉన్న పూలను తీసేస్తారు. కొత్తగూడెంలో పుట్టి పెరిగి ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో వార్డు మెంబర్ నుండి మంత్రి వరకు చేశా.. కొత్తగూడెంలో మీ ఆటలు సాగవు మేము ఏమైనా చెవులో పూలు పెట్టుకున్నామా..? కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో పోటీ చేస్తా.. టికెట్ నాదే..గెలిచేది నేనే..." అని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు షాకింగ్ కామెట్స్ చేశారు.



కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం పట్టణం పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్ తోటే నీళ్లు, నిధులు, నియామకాలు అద్భుతంగా తెలంగాణ సాధించిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందంటే కారణ ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ అని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని, కార్యకర్తకి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, నా తుది శ్వాస వరకు ప్రజాసేవ చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఏ రజాక్, టీబీజీకేస్ నాయకులు కాపుకృష్ణ, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వజ్జ రాజు, కౌన్సిలర్‌లు మోర రూప, కూరపాటి విజయలక్ష్మి, కోలాపూరి ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, వేముల ప్రసాద్, అంబుల వేణు, బండి నరసింహా, మాదా సత్యవతి, కోఆప్షన్ సభ్యులు దుంపల అనురాధ, ఎంపిటిసి భూక్యా రుక్మిణి, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్, దిశా కమిటీ సభ్యుడు పరంజ్యోతిరావు, అడ్వకేట్లు లక్కినేని సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణ, అడపాల పార్వతి, బిఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్, ఎండీ గౌస్, బాలాజీ నాయక్, అరుణ్, మజీద్, రాజు గౌడ్, హుస్సేన్, పితాని సత్యనారాయణ, మోరే రమేష్, దొమ్మేటి నాగేశ్వరరావు, అశోక్, కొయ్యాడ శీను, రాజేందర్, సురేందర్, సూరిబాబు, డాబా నాగేశ్వరరావు, కూరపాటి సుధాకర్, లచ్చిరాం, బుక్య శ్రీను, పురుషోత్తం, రెడ్డి బ్రదర్స్, ఉమర్, రాసపల్లి ప్రసాద్, బుచ్చయ్య, మాదా శ్రీరాములు, చెల్లా భాస్కర్, మధుసూదన్ రావు, విజయ, వాణి రెడ్డి, చల్లా శకుంతల, గాయత్రి, మునిలా, నక్క సృజన, నాగమణి, కర్రీ అపర్ణ, మెరుగు అనసూయ, ఆవునూరి చంద్రయ్య, అశోక్, మున్నా, ఈశ్వర్, సర్పంచ్ రతన్ నాయక్, ఫోటోగ్రాఫర్ రాజేష్, తమ్మిశెట్టి నాగమణి, పులి మోహన్ రావు, కరాటే శ్రీనివాస్, కూరగాయల శీను, మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, మహిళా నాయకురాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఈ ఏడాది 750 లక్షల టన్నుల

# బొగ్గు ఉత్పత్తి సాధించాలి



- నాలుగు కొత్త ప్రాజెక్టుల నుండి 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకం
- కేంద్రం వేలంలో పెట్టిన ఆ నాలుగు బ్లాకులు సింగరేణికే వచ్చే అవకాశం
- మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌తో పాటు భారీగా సోలార్ విస్తరణ
- ఉత్పత్తి వ్యయం తగ్గింపు.. ఉత్పాదకత పెంచుకుంటేనే మనుగడ
- ఏరియా జీఎంల సమీక్షా సమావేశంలో ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్



**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ఈ ఏడాదిలో ప్రారంభం కానున్న నాలుగు కొత్త ఓపెన్ కాస్టు గనుల నుంచి నిర్దేశిత ఉత్పత్తిని సాధించడం అత్యంత కీలకమని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ సాధించటంపై హర్షం ప్రకటిస్తూ ఏరియాలో జీఎం లకు, కార్మికులకు, అధికారులకు తన అభినందనలు తెలియజేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఐదు ఏరియాలు, 11 ఓపెన్ కాస్ట్ గనులు. 8 భూగర్భగనులు నూరు శాతం కన్నా ఎక్కువ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంపై ఆయన అభినందనలు తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. ఈ భారీ లక్ష సాధనలో అన్ని అనుమతులు లభించిన ఒడిశా రాష్ట్రంలోని నైనీ ఓపెన్ కాస్ట్ గని, కొత్తగూడెంలోని వీకే ఓపెన్ కాస్ట్ గని, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీ విస్తరణ గని, గోలేటి ఓసీ నుంచి తీసే 104 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి చాలా కీలకం కానుందని తెలిపారు.

నైనీ బొగ్గు బ్లాకుకు అన్ని అనుమతులు లభించాయని, ఆ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరింత సహకరిస్తే అక్కడ ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు, వచ్చే ఏడాది 100 లక్షల టన్నులు, ఆ తర్వాత నుండి ఏడాదికి 150 లక్షల టన్నుల చొప్పున బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు.

అలాగే కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్టుకు సంబంధించి దాదాపు అన్ని అనుమతులు సాధించామని, అటవీ అనుమతులు కూడా రానున్నాయని, దీంతో కనీసం ఏడాది 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉంటుందన్నారు. ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీ విస్తరణ గని నుండి ఈ ఏడాది చివరికి కల్లా కనీసం 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. గోలేటి ఓసీ నుంచి 4లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వం వేలంలో ఉంచిన సింగరేణికి సంబంధించిన నాలుగు గనులు కూడా తిరిగి సింగరేణికే కేటాయించేందుకు సానుకూలత కనిపిస్తోందని తెలిపారు. రానున్న మూడేళ్లలో 800 లక్షల టన్నుల ఉత్పత్తి మైలురాయితోపాటు 50 వేల కోట్ల టర్నోవర్ను సాధించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు.
మరో ఐదేళ్ల లో ప్రైవేటు బొగ్గు ఉత్పత్తి సంస్థలతో ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థలకు గట్టి పోటీ ఎదురుకానున్నదని, దీనిని ఎదుర్కోవాలంటే ఇప్పటి నుంచే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాలని, ఉత్పాదకత పెంచుకోవాలన్నారు. భూ గర్భ గనుల్లో టన్ను ఉత్పత్తి వ్యయం ప్రస్తుతం 8 వేలకు చేరిందని, దీనిని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రత్యేక కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ ఉత్పత్తికి అవకాశం ఉందో అక్కడ మరింత ఎక్కువ శ్రద్ధ వహించి ఉత్పత్తిని పెంచాలన్నారు. మరో మూడు రోజుల్లో అన్ని ఏరియాల జీఎంలు ఏరియాలోని గనుల అధికారులు, కాంట్రాక్టర్ల లతో సమావేశమై ఉత్పత్తి పెంపుదలకు కృషి చేయాలని, అనుమతులకు సంబంధించి ప్రభుత్వ అధికారులతో నిరంతరాయంగా సంప్రదింపులు జరుపుతూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎన్.బలరామ్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్), డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, శ్రీ ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్), అడ్వైజర్ సురేంద్ర పాండే (ఫారెస్ట్రీ), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె. ఆల్విన్, జీఎం (కో ఆర్డినేషన్)ఎం.సురేష్, జి.ఎం(సీపీపీ) సి.హెచ్. నరసింహారావు, జి.ఎం(మార్కెటింగ్ ) కె.సూర్యనారాయణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలు, కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జి.ఎంలు పాల్గొన్నారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్‌లో కొత్తగూడెం ఏరియా నుండి కొత్తగూడెంఏరియా జిఎం జక్కం రమేష్, ఎస్ఓటుజిఎం శ్రీరమేష్, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, ఏజియఎం సివిల్ సూర్యనారాయణ, ఏజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, పిఓ వెంకటా చారి, డిజిఎం ఐఈ యోహన్, మేనేజర్ ఐటియ శేషశ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సరుకులు సకాలంలో సరఫరా చేయకుండా

# కేంద్రాలను నడిపించేది ఎలా..?

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జములయ్య**

**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**



గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో సరఫరా చేయకుంటే కేంద్రాలను నిర్వహించేది ఎలా నిర్వహిస్తారని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియా అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పప్పు, నూనె అందుబాటులో లేకుండా పోయాయని గుడ్లు



సకాలంలో సరఫరా కావడం లేదని దీంతో అంగన్వాడి టీచర్లు ఆయాలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఇంటి అద్దెలు, కూరగాయలు, గ్యాస్, స్టేషనరీ బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి జాప్యం చేస్తున్నారని అదేవిధంగా పోషణ పక్వాడ్, ఈవెంట్స్ డబ్బులు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రేషన్ షాప్ నుంచి బియ్యం సరఫరా చేస్తున్న ఆటోల కిరాయి కూడా చెల్లించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు నెలల తరబడి జాప్యం చేస్తూ సిబ్బందిని అప్పులపాలు చేస్తున్నారని ఇది ప్రభుత్వానికి తగదన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను వేతనాలను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు సమావేశంలో అసోసియేషన్ జిల్లా నాయకులు గోనె మణి, ప్రమీల, నందిని దేవి, టి పద్మావతి, భాగ్యలక్ష్మి, రజిత, శ్రీదేవి, రాధా, ఎస్తేరు రాణి, యు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా

# జిల్లా అధ్యక్షునిగా కర్నే మురళి

**నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**శామ్, ఏప్రిల్03(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా కర్నే మురళిని నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సోమవారం నాడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు జిల్లాలో సోషల్ మీడియా బలోపేతానికి కృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు కర్నే మురళి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులతో సమన్వయం చేసుకుంటూ సోషల్ మీడియాని జిల్లాలో మరింత బలోపేతం చేస్తానని వారు అన్నారు.